10 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 161 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



ఆదివారం రోజున రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, కమలం గుర్తుకే ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన అదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించబోతున్నారు

- నవీన్ యాదవ్ 30 వేల నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నారు
- కొన్ని చానల్స్ తో ఫేక్ సర్వేలు చేయించుకొని బిఆర్ఎస్ కుట్రలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 09:

యూసఫ్ గూడ లో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం పదేళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు... రెండేళ్ల అభివృద్ధి పాలనకు బేరీజు వేసుకొని ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు కిషన్ రెడీ కేటీఆర్ కలిసి దీపక్ రెడ్డిని బలి చేస్తున్నారు జూబ్లీ హిల్స్ ప్రజలు బిఆర్ ఎస్ ,బీజేపీకి ఓటు వేసిన నోటా కి వేసినట్లే నవీన్ యాదవ్ జూబ్లీ హిల్స్ ప్రజల కష్టాలు పంచుకునే నాయకుడు బిఆర్ఎస్ బీజేపీ నేతలు ఎన్ని కుప్పి గంతులు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు జూబ్లీ హిల్స్ లో 15 వేల రేషన్ కార్డులు ఇచ్చాం జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టంకట్టబోతున్నారు బిఆర్ఎస్ నేతలు పొర్లు దండాలు పెట్టిన గెలిచేది

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు...

- కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది
- కేటీఆర్ దశ బాగా లేదు... కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం లేదని ఎద్దేవా
- పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని విమర్శలు
- అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం
- ఐటీ, ఫార్మా రంగాలను వారు ప్రోత్సహించారన్న ముఖ్యమంత్రి
- ఐటీ రంగానికి పునాది వేసిన నేత నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి
- హైదరాబాదులో మీట్ ది ప్రెస్ కార్యక్రమం
- జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు



*బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.*

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:

కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్-ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి

## కొల్లూరు కాలనీ వాసులకు 24 గంటల్లో హామీలు నెరవేర్చాం

- త్వరలో మరిన్ని సమస్యల పరిష్కారం
- కాంగ్రెస్ పాలనకు ఇది నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09 :



కొల్లూరు కాలనీ వాసులకు వారం రోజుల క్రితం ప్రభుత్వ పక్షాన ఇచ్చిన హామీలను 24 గంటలు తిరక్కముందే అమలు చేయడం ప్రారంభించామని ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనాదక్షతకు నిదర్శనమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు కాలనీలో సుమారు 16 వేల కుటుంబాలకు చెందిన 48 వేలకు పైగా ప్రజలు నివసిస్తున్నారు. వారం రోజుల క్రితం ఈ కాలనీని సందర్శించిన మంత్రి పొంగులేటి, ఇతర మంత్రుల ఇచ్చిన హామీ నేపధ్యంలో ఆదివారం నాడు మరో సమావేశం నిర్వహించారు సమావేశంలో

## వెంగళరావు నగర్ డివిజన్‌లో మంత్రి తుమ్మల పాదయాత్ర

- జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ పాదయాత్ర
- తుమ్మల తో పాటు పాదయాత్రలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 09:

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ లో మంత్రి తుమ్మల పాదయాత్ర చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్

## టెలివిజన్ కార్మికులకు అండగా ఉంటాం

సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:

టెలివిజన్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆదివారం బేగంపేట్ లోని హరిత ప్లాజా హోటల్ లో "తెలంగాణ టెలివిజన్ డెవలప్ మెంట్ ఫోరం" ఆధ్వర్యంలో నిర్వహించిన "కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

## ముస్లింలు ఆర్ఎస్ఎస్ లో చేరొచ్చా?...

### మోహన్ భగవత్ సమాధానం ఇదే!



- ఆర్ఎస్ఎస్‌లోకి వచ్చే వారు మతాన్ని పక్కనపెట్టి రావాలన్న భగవత్
- సంఘ్‌లోకి అడుగుపెట్టే వారంతా భారతమాత బిడ్డలేనని వెల్లడి
- ఆర్ఎస్ఎస్‌ను రిజిస్టర్ చేయాల్సిన అవసరం చట్ట ప్రకారం లేదని స్పష్టీకరణ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు

### బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు

- బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య
- ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ
- నితీశ్ కుమార్ పాలన కొనసాగాలని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో బీహార్ పాత్ర కీలకమని వెల్లడి



బీహార్ వెలుతురు నవంబర్ 09:

బీహార్ రాష్ట్ర అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే, అక్కడ మరోసారి ఎన్డీయే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండే 'డబుల్

## పాతబస్తీలో హిందూ మైనర్ అమ్మాయిలపై డ్రగ్స్ రాకెట్ పంజా

- డ్రగ్స్ కు అలవాటు చేసి కిడ్నాప్ చేసి అత్యాచారాలు చేస్తున్నారు
- కేసులు పెట్టినా పాతబస్తీ పోలీసులు పట్టించుకోవడం లేదు
- విచారణ చేయకుండా డ్రగ్స్ ముఠాతో అంటకాగుతున్నారు
- డ్రగ్స్ రాకెట్ కు మజ్లిస్ అండగా ఉంది
- డ్రగ్స్ రాకెట్ కు బెంగాల్ లోని హిందూ కుటుంబాల మైనర్లు బలైపోతున్నాయి
- నషా ముక్త్ తెలంగాణ అంటే ఇదేనా?.....
- సీఎం గారు మీరే స్వయంగా హోంశాఖను చూస్తున్నారు
- చీమ చిటుక్కుమంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ మీకు సమాచారాన్ని చేరవేస్తుంది కదా?
- ఇంత జరుగుతున్నా చూసీ చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు
- మీ ఇంటెలిజెన్స్ రాజకీయ నేతలను, పార్టీలను కంట్రోల్ చేయడానికి ఉపయోగిస్తున్నారా?
- తక్షణమే రంగంలోకి దిగండి
- డ్రగ్స్ రాకెట్ ను ఏరివేయండి

### మజ్లిస్ అండతో చెలరేగిపోతున్న డ్రగ్స్ ముఠాకు బలైన మైనర్ పిల్లల తల్లిదండ్రులను మీడియా ముందుకు తీసుకొచ్చిన కేంద్ర మంత్రి



- పాతబస్తీ అని వదిలేస్తే చివరకు మీ ఇంటిదాకా, మా ఇంటిదాకా డ్రగ్స్ రాకెట్ విస్తరించే ప్రమాదముంది
- మజ్లిస్ పైరవీలకు తావు లేకుండా పాతబస్తీలో సమర్థులైన పోలీసులకు పోస్టింగులివ్వండి
- ఎవరి ఒత్తిళ్లకూ లొంగవద్దు
- డ్రగ్స్ రాకెట్ వెనుక ఉన్న సూత్రధారుల అంతు చూడండి
- బీజేపీయే పాతబస్తీలో వేలాది మంది హిందూ రక్షక దళాలను ఏర్పాటు చేసి కవాతు నిర్వహిస్తాం
- అదే జరిగితే యుద్ధం మొదలైనట్లే
- అవసరమైతే నేనే స్వయంగా పాతబస్తీలో పాగా వేస్తా
- లేనిపక్షంలో బీజేపీయే జోక్యం చేసుకుంటుంది
- హిందువులను, వారి పిల్లలను కాపాడుకుంటాం
- శాంతి భద్రతల సమస్య వస్తే దానికి ముఖ్యమంత్రే బాధ్యత వహించాల్సి ఉంటుంది
- సీఎం వెంటనే స్పందించకపోతే చట్టానికి లోబడి కేంద్ర బలగాలను పాతబస్తీలో దించాల్సి ఉంటుందని హెచ్చరిక
- పాతబస్తీలో డ్రగ్స్ రాకెట్ కు అరాచకాలను వెల్లడించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:

పాతబస్తీలో మజ్లిస్ అండతో డ్రగ్స్ రాకెట్ హిందూ మైనర్ అమ్మాయిలను టార్గెట్ చేసి కిడ్నాప్, అత్యాచారాలు చేస్తూ వాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా పాతబస్తీ పోలీసులు కనీసం విచారణ జరపడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయం తెలిసినా మజ్లిస్ కు ఒత్తిళ్లతో చూసీ చూడనట్లు వ్యవహిస్తోందని విమర్శించారు.

## కొల్లూరు కాలనీ వాసులకు 24 గంటల్లో హామీలు నెరవేర్చాం



సహచర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ్ సహాయం రఘుకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి, కౌన్సిలర్ భరత్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కొల్లూరు 2 బిహెచ్‌కే కాలనీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారం రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం కాలనీ వాసుల చాలా సమస్యలను 24 గంటల్లోనే పరిష్కరించామని వివరించారు. కాలనీలో సన్నబియ్యం తీసుకునే లబ్ధిదారుల కోసం రేషన్ షాపు, కాలనీలోపలకి ఆర్టీసీ బస్సులు వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. కాలనీవాసుల రక్షణ కోసం శాశ్వత పోలీస్ స్టేషన్ నిర్మాణం నిర్మాణం చేపట్టాం. అంతేగాక 24 గంటల్లోనే తాత్కాలికంగా ఔట్ లెట్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలోనే ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. అత్యవసర కోసం రెండు అంబిలెన్స్ లను అందించామని తెలిపారు. కాలనీలో స్పీడ్ బ్రేకర్లు, సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేస్తామని , శ్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు మొదలయ్యాయని తెలిపారు. కాలనీలో అరులైన పేదలందరికీ గృహ జ్యోతి పథకం కింద 200 వరకు యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తామని వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ తీసుకునే విధంగా వచ్చే నెల నుంచి ఇక్కడే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాలనీలో షాపుల ఏర్పాట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని చెబుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే కాలనీవాసులు కమిటీని వేసుకోవాలని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు.

## వెంగళరావు నగర్ డివిజన్‌లో మంత్రి తుమ్మల పాదయాత్ర



యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ వెంగళరావు నగర్ డివిజన్ లో జరిగిన పాదయాత్ర లో మంత్రి తుమ్మల తో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. నేటితో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ముగుస్తుండడంతో మంత్రి తుమ్మల చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ భవిష్యత్ ను నిర్దేశించే కీలకమైన ఉప ఎన్నికన్నారు. దబీ.ఆర్.ఎస బిజేపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్రలను చైతన్యవంతమైన జూబ్లీ హిల్స్ ఓటర్లు తిప్పి కొట్టాలని మంత్రి తుమ్మల కోరారు. హైదరాబాద్ అబివృద్ధి సుస్థిర ప్రభుత్వం కోసం సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో మేధావులు అపార్ట్మెంట్ వాసులు పోలింగ్ కు తరలి రావాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఎల్లారెడ్డి గూడ కృష్ణ అపార్ట్ మెంట్ వాసులు ఆత్మీయ సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఉప ఎన్నికల పోలింగ్ నాడు అపార్ట్మెంట్ వాసులు తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని మనవి చేశారు. వెంగళరావు నగర్ డివిజన్ లో మంత్రి తుమ్మల పాదయాత్రకు పలు సంఘాలు కాలనీ వాసులు సంఘాబావం గా కదలి వచ్చారు. ఎన్నికల ప్రచారం ఆఖరు రోజు కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రతో జోష్ లో ఉన్నారు. జూబ్లీ హిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్ర లో వైరా ఎమ్మెల్యే రా%శీ%దాస్ నాయక్ కార్పోరేషన్ చైర్మన్ లు స్థానిక నేతలు పాల్గొన్నారు

## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు

ఇంజిన్ సర్కార్'తోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారానికి చివరి రోజైన ఆదివారం నాడు ఆయన పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం బీహార్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, ఇలాంటి కీలక సమయంలో ప్రభుత్వ మార్పు జరిగితే మొత్తం ప్రక్రియ గాడి తప్పుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ తప్పిదాన్ని ఆయన ఉదాహరణగా చూపించారు. "మా రాష్ట్రంలో 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చింది. వారు పాలన చేపట్టిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. పెట్టుబడులు ఆగిపోయాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. "బీహార్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చాలా అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలిసి పనిచేస్తేనే బీహార్ కలలు సాకారమవుతాయి. ప్రస్తుతం అభివృద్ధి అనే విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం సిద్ధంగా ఉంది. ఇది ఆగిపోవాల్సిన సమయం కాదు. అందుకే, మా కూటమికి ఐదోసారి అధికారం ఇవ్వండి. మేమంతా కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి కాకముందు బీహార్‌లో 'జంగిల్ రాజ్' నడిచిందని లోకేశ్ గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చిన తర్వాతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. "నేను పాట్నాలోని పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. ఇక్కడి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పనులపై వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు అత్యధిక నిధులు కేటాయించారు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆయన వివరించారు. ప్రధానంగా మూడు కారణాల వల్ల బీహార్‌లో ఎన్డీయే గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. నాయకత్వ పనితీరు, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, ప్రభుత్వాల కొనసాగింపు అనేవి రాష్ట్ర పురోగతికి కీలకమన్నారు. 'వికసిత భారత్' లక్ష్యాలను చేరుకోవడంలో బీహార్ పాత్ర చాలా ముఖ్యమైనదని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం యువత ఎన్డీయే విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. రాష్ట్రాలు బలపడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, సరైన సమయంలో దేశ ప్రజలు సరైన నాయకుడిని ప్రధానిగా ఎన్నుకున్నారని, ఫలితంగా గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

## ముస్లింలు ఆర్ఎస్ఎస్ లో చేరొచ్చా?...

(ఆర్ఎస్ఎస్)లో ముస్లింలు చేరవచ్చా? అనే ప్రశ్నకు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆసక్తికరమైన సమాధానమిచ్చారు. బెంగళూరులో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎవరైనా సంఘ్‌లోకి వచ్చేటప్పుడు తమ మతపరమైన గుర్తింపును పక్కనపెట్టి రావాలని స్పష్టం చేశారు. "సంఘ్‌లో బ్రాహ్మణులకు, ఇతర కులాల వారికి, ముస్లింలకు, క్రైస్తవులకు అంటూ ప్రత్యేకంగా ప్రవేశం ఏమీ ఉండదు. ఆర్ఎస్ఎస్ లోకి వచ్చేటప్పుడు మీరు భారతమాత బిడ్డగా మాత్రమే రావాలి" అని ఆయన వివరించారు. ముస్లింలు, క్రైస్తవులు కూడా వస్తున్నారని, అయితే తాము వారి సంఖ్యను లెక్కించబోమని, వారి వివరాలు అడగబోమని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ను ఎందుకు రిజిస్టర్ చేయలేదంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. "సంఘ్ 1925లో బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైంది. అప్పుడు వారితో రిజిస్టర్ చేయించుకోవాలని మీరు ఆశిస్తున్నారా? స్వాతంత్ర్యం తర్వాత వచ్చిన చట్టాలు కూడా రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయలేదు. చట్ట ప్రకారం మేం 'వ్యక్తుల సమూహం' (బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్)గా గుర్తింపు పొందాం. ప్రభుత్వం మమ్మల్ని మూడుసార్లు నిషేధించింది... అంటే మమ్మల్ని గుర్తించినట్లే కదా? కోర్టులు కూడా ప్రతిసారీ ఆ నిషేధాన్ని కొట్టివేశాయి. హిందూ ధర్మానికి రిజిస్ట్రేషన్ లేదు కదా? అలాగే మాకు కూడా అవసరం లేదు" అని ఆయన వివరించారు.

# పాతబస్తీలో హిందూ మైనర్ అమ్మాయిలపై డ్రగ్స్ రాకెట్ పంజా

పాతబస్తీలోని హిందు అమ్మాయిలు అత్యధికంగా చదువుకునే స్కూల్ టార్గెట్ చేస్తూ డ్రగ్స్ ముఠా అరాచకాలు చేస్తున్నా ఇప్పటి వరకు ఒక్క చర్య కూడా తీసుకోలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన డ్రగ్స్ ముఠా అంతు చూసి మైనర్ బాలికల జీవితాలను కాపాడకపోతే పాతబస్తీలో వేలాది మంది హిందు యువకులతో రక్షక దళాలలను రంగంలోకి దింపుతామని స్పష్టం చేశారు. అవసరమైతే చట్టానిక లోబడి కేంద్ర దళాలను కూడా పాతబస్తీలో మోహరింపజేయాల్సి ఉంటుందన్నారు. ఇంకా అవసరమైతే తానే స్వయంగా పాతబస్తీలో పాగా వేసి డ్రగ్స్ ముఠా అంతు చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేఎల్పీ ఉపనాయకుడు పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, గోషామహల్ అధ్యక్షులు ఉమా మహేందర్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, రాష్ట్ర నాయకులు జి.మనోహర్ రెడ్డి తదితరులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ డ్రగ్స్ రాకెట్ అరాచకాలపై మాట్లాడారు. అందులోని ముఖ్యాంశాలులి

తెలంగాణలో హిందు సమాజం జాగ్రుతం చేయాల్సిన అవసరముంది. పాతబస్తీలోని హిందూ అమ్మాయిలు చదివే స్కూల్ ను టార్గెట్ గా చేసుకుని ఒక డ్రగ్స్ రాకెట్ నడుస్తోంది. మైనర్ బాలికల జీవితాలను ఆ రాకెట్ నాశనం చేస్తోంది. పాతబస్తీలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే కేరళ ఫైల్స్ సినిమాను తలపిస్తోంది. మైనర్ బాలికలే వీరికి టార్గెట్. మొదట ఈ రాకెట్ ఆ స్కూల్ లో ఒక అమ్మాయిని టార్గెట్ చేసి బర్త్ డే పేరుతో ముస్లిం అమ్మాయి ఇంటికి పిలిపించి తక్కువ డ్రగ్స్ డోసు ఉన్న చాక్లెట్ తిన్పించారు. ఆ తరువాత మెల్లమెల్లగా ఆ చాక్లెట్లలో డ్రగ్స్ డోసు పెంచి వాటిని అలవాటు చేశారు. ఆ తరువాత 6 రోజులపాటు ఆ అమ్మాయిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లి అత్యాచారం చేశారు. అమ్మాయి తల్లిదండ్రులు టెన్షన్ తో పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు విచారణ చేయరు. ఫిర్యాదు చేసిన ఒకటి రెండ్రోజులకే ఆ అమ్మాయిలను ఇంటి వద్ద వదిలి వెళతారు. విచారణ జరపాలని అడిగితే... మీ అమ్మాయి ఎట్లాగూ వచ్చింది కదా? ఇక విచారణ ఎందుకంటే కేసును క్లోజ్ చేస్తారు. ఆ తరువాత కూడా ఆ అమ్మాయిని తీసుకెళ్లి బట్టలిప్పి రేప్ చేస్తూ మొత్తం వీడియో తీశారు. ఎవరికైనా చెబితే ఆ వీడియోను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తాం... మీ స్కూల్ కు పంపుతామని బెదిరించారు. ఇది ఒక్క అమ్మాయి విషయంలోనే కాదు.... ఇట్లాంటి కేసులు అక్కడ చాలా ఉన్నాయి. సుమారు రెండు దశాబ్దాల కిందట జీవనోపాధి కోసం వెస్ట్ బెంగాల్ నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చిన కొన్ని కుటుంబాలు పాతబస్తీలో కూలీనాలీ చేసుకుని బతుకుతున్నారు. నా పక్కన ఉన్న ఈ ఇద్దరి బిడ్డలను స్థానికంగా ఉండే ఆదిల్ అలియాస్ అజీజ్ ముఠా డ్రగ్స్ కు అలవాటు చేసి చివరికి బానిసల్ని చేశారు. 26.10.2025న తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో ఇక్కడ కూర్చున్న ఒక తండ్రి మైనర్ కుమార్తె (వయస్సు 16 సంవత్సరాలు)ను ఒక డ్రగ్స్ గ్యాంగ్ రాత్రిపూట తీసుకెళ్లారు. మరుసటి రోజు ఉదయం తల్లిదండ్రులు నిద్రలేచేసరికి ఆమె ఇంట్లో లేదు. వెంటనే వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు...మొన్న పోయింది కదా... ఇప్పుడు కూడా వస్తది లేదు.. ప్రాణాలతో వస్తే సరిపోతది కదా? అంటూ అక్కడి పోలీసులు సమాధానం చెబుతూ పంపించారు.

చివరకు మా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉమా మహెందర్ వెళ్లి పోలీసులపై వత్తిడి చేసి హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తామని ఒత్తిడి తెస్తే... ఆ బాలికను డ్రగ్స్ గ్యాంగ్ పోలీసు స్టేషన్ పరిసరాల్లో వదిలి వెళ్లారు. ఎవరికైనా చెబితే మీ తల్లిదండ్రులను చంపేస్తాం అని బాలికను బెదిరించారు. ఆ బాలిక ఇంటికి చేరింది. మీ బిడ్డ దొరికింది కదా అని చెప్పి పోలీసులు ఆ కేసును క్లోజ్ చేశారు. ఎలాంటి ఇన్వెస్టిగేషన్ చేయలేదు. డ్రగ్స్ కు అలవాటు ఆ మైనర్ బాలిక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తోంది. తన వద్ద ఏ వస్తువుంటే ఆ వస్తువును విసిరికొడుతూ పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తోంది. మళ్లీ డ్రగ్స్ కోసం ఆదిల్ అనే వ్యక్తి తీసుకెళుతున్న దృశ్యాలు కూడా సీసీ పుటేజీల్లో రికార్డు అయ్యాయి.

ఆ బాలికను తల్లిదండ్రులు, కాలనీ వాళ్లు గుచ్చి గుచ్చి అడిగితే తనతో పాటు మరెందరో మైనర్ బాలికలకు డ్రగ్స్ బలవంతంగా తినిపించినట్లు ఆమె చెప్పింది. ఆదిల్ అతని స్నేహితులు (ఆ సమూహ సభ్యులు) వారి లైంగిక చర్యలను వీడియోలు మరియు నగ్న చిత్రాలను చిత్రీకరిస్తూ వారిని లైంగిక చర్యలకు బలవంతం చేశారని ఆ అమ్మాయి వాపోయింది. తరువాత కూడా ఈ బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తునే ఉన్నారు. సోషల్ మీడియాలో నగ్న చిత్రాలు మరియు వీడియోలను పోస్ట్ చేస్తామని బెదిరించారు.

ఆ సదరు బాలిక ఆరోగ్యం బాగా లేకపోవడంతో 06.11.2025 తేదీన, తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో, డ్రగ్స్ గ్యాంగ్ మెయిన్ లీడర్ అజీజ్ అలియాస్ ఆదిల్ అనే వ్యక్తి వాళ్లను అడ్డగించిండు. తనతో రావాలని ఆ అమ్మాయిని డిమాండ్ చేసి, స్కూటర్‌పై బలవంతంగా తీసుకెళ్లాడు. తల్లి దండ్రులు అతనిని వెంబడించడానికి ప్రయత్నించారు వాళ్లు పట్టుకోలేక పోయారు. చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (%దీచీ%) సెక్షన్ 137(2) కింద ఎఫ్ఐఆర్ (%ఖీ×=%) నెం. 192/2025 నమోదు చేయబడింది. పదేపదే పోలీసు అధికారులను అభ్యర్థించినప్పటికీ ఎలాంటి ఇన్వెస్టిగేషన్ చేయలేదు. ఆ ఎఫ్ఐఆర్ లో నిందితుడైన ఆదిల్ పేరు కూడా రాయలేదు. ఆ డ్రగ్స్ గ్యాంగ్ డ్రగ్స్ వాడకం, బాలిక అత్యాచారంపై ఎట్లాంటి విచారణ చేయలేదు. ఇప్పుడా అమ్మాయి భరోసా సెంటర్ లో ఉంది. ఇట్లాంటి అమాయక మైనర్ బాలికలు ఎందరో ఆ డ్రగ్స్ రాకెట్ గుప్పిట్లో బందీలై విలవిల్లాడుతున్నరు.

అంతేగాకుండా మేం పిలిచినప్పుడల్లా రావాల్సిందే అని ఆ బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తునే ఉన్నారు. అంతేగాదు, నువ్వే కాదు...మేం ఏ అమ్మాయిని తీసుకురావాలని చెబితే.. ఆ అమ్మాయిలందరినీ మా దగ్గరికి తీసుకురావాలని బెదిరించారు. లేకుంటే నీ వీడియోలు బయటపెడతాం. నిన్ను చంపేస్తామని బెదిరించారు. దీంతో చేసేదేమీ లేక ఈ ఒక్క అమ్మాయే మరో 9 మంది అమ్మాయిలను ఈ డ్రగ్స్ రాకెట్ వద్దు తీసుకెళితే వారిని ఆ ముఠా అన్ని విధాలా వేధింపులకు గురిచేశారు. ఇన్ని సంఘటనలు జరిగినా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు.. ఆ తరువాత క్లోజ్ చేస్తున్నారే విచారణ జరపడం లేదు. ఒక్కడిని కూడా అరెస్ట్ చేయలేదు. ఇదేందని అడిగితే ఒక పోలీసోడు 'ఇదంతా కామన్' అంటున్నడట. వాడి బిడ్డకో, వాడి పిల్లలకు ఇట్లాంటి అన్యాయం జరిగినా అట్లనే అంటాడా? ఒకవేళ ఒత్తిడి తెస్తే ఎవరైనా డ్రగ్స్ ముఠా సభ్యుడిని పోలీసులు పట్టుకొస్తే స్థానిక మజ్లిస్ నాయకులు స్టేషన్ కు వచ్చి సదురు ముఠా సభ్యుడిని తీసుకెళ్లిపోతారు. తప్పు మీ అమ్మాయిదే కదా... ఆమెను కంట్రోల్ లో పెట్టుకోండని ఉచిత సలహా ఇస్తారు.

పాతబస్తీ మజ్లిస్ అడ్డా కాబట్టి... ఒవైసీ చెప్పినట్లు నడవాలంటే వాళ్లు చెప్పినట్లు వినే పోలీసుల లిస్ట్ తయారు చేసి ఓల్డ్ సిటీలో పోస్టింగ్ ఇప్పించుకుంటున్నారు. ఓట్ల కోసం, రాజకీయ అవసరాల కోసం ఈ ప్రభుత్వం మజ్లిస్ సంకనాకుతోంది. మజ్లిస్ అండతో పోలీసులు డ్యూటీ నిర్వర్తించకుండా డబ్బులు దండుకుంటున్నరు. ఇది ఒక్కరో ఇద్దరో కాదు...వందల మంది మైనర్ అమ్మాయిల జీవితాలు, భవిష్యత్తు ఆ డ్రగ్స్ ముఠా చేతిలో నలిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా చూసీ చూడనట్లు ఉన్నారంటే... అది కూడా ఒక బతుకేనా? ఇది పాతబస్తీకే పరిమితం కాదు.. రేపో మాపో మీ ఇంటికో, మా ఇంటికో కూడా ఈ డ్రగ్స్ రాకెట్ ముఠా విస్తరించే ప్రమాదముంది. ఒక్క అమ్మాయికి జరిగిన అన్యాయంపై విచారణ జరిపితే డ్రగ్స్ ముఠా అంతు చూసినట్లయితే ఇయాళ వందల మంది అమ్మాయిల జీవితాలు నాశనమయ్యేది కాదు కదా?

ఇప్పుడు ఈ కేసు విన్నాక పోలీసులు, డ్రగ్స్ గ్యాంగ్ కు ఎంతగా కోఆపరేట్ చేస్తున్నారో స్పష్టంగా అర్థమైతుంది. మైనర్ బాలికలు కిడ్నాప్ అయి రోజుల తరబడి అత్యాచారాలకు గురవుతున్న సంగతి, వారిని ఎవరు వాడుకుంటున్నారో పోలీసులకు తెలుసు. తల్లిదండ్రులు కేసు పెట్టిన 2, 3 రోజుల తరువాత వారి పిల్లలను పోలీస్ స్టేషన్ పరిసరాల్లోనే ఆ గ్యాంగ్ వదిలేసి వెళుతున్నారంటే.... పోలీసులే ఆ గ్యాంగ్ తో టచ్ లో ఉన్నారని, అందుకే ఆ పిల్లలు వస్తున్నారని తెలుస్తోంది. అంటే పాతబస్తీలో కొందరు పోలీసుల కనుసన్నల్లోనే డ్రగ్స్, కిడ్నాప్, హత్యాచారం రాకెట్ నడుస్తోందని స్పష్టంగా అర్థమవుతోంది.

నేను ఎగ్జాంపుల్ గా ఒక కేసు మాత్రమే చెప్పిన. ఇట్లాంటివి వందలు, వేల సంఖ్యలో ఉన్నయ్. డ్రగ్స్ రహిత రాష్ట్రం చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ఏం చెబుతాడు? మోదీ డ్రగ్స్ ముక్త్ భారత్ చేసేందుకు ఉక్కు పాదం మోపుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం నషా యుక్త్ తెలంగాణగా మార్చాలనుకుంటున్నాడా? పాతబస్తీలో జరుగుతున్న దురాగతాలను చూడలేక ఎంతో మంది వలస వచ్చిన బెంగాలీ కుటుంబాలు వాళ్ల రాష్ట్రాలకు తరలివెళ్లాయి.

ముఖ్యమంత్రికి ఆ డ్రగ్స్ గ్యాంగ్ ను పట్టుకునే దమ్ము లేదా? నిజాయితీ కలిగిన పోలీసులను పంపి ఫ్రీ హ్యాండ్ ఇచ్చి డ్రగ్స్ రాకెట్ కట్టించలేరా? చీమ చిటుక్కుమన్నా సీఎం కు విషయం తెలిసేలా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంది. మరి ఇదంతా సీఎం దృష్టికి రాకుండా ఉందంటే నమ్మశక్యంగా కూడా లేదు. లేక ఒవైసీకి కోపం వస్తుందని చూసీ చూడనట్లుగా వదిలేయాలని నిర్ణయించుకున్నడా? అసలు ఇంటెలిజెన్స్ వ్యవస్థ రాజకీయ నేతలను, పార్టీలను కంట్రోల్ చేయడానికి ఉపయోగిస్తున్నారా? పాతబస్తీ అని వదిలేస్తే... చివరకు మీ ఇంటిదాకా, మా ఇంటిదాకా డ్రగ్స్ రాకెట్ విస్తరించే ప్రమాదముంది. ఇకనైనా తక్షణమే పోలీసులను రంగంలోకి దించండి. డ్రగ్స్ రాకెట్ ను ఏరివేయండి. మజ్లిస్ పైరవీలకు తావు లేకుండా పాతబస్తీలో సమర్ధులైన పోలీసులకు పోస్టింగులివ్వండి. ఎవరి ఒత్తిళ్లకూ లొంగవద్దు. డ్రగ్స్ రాకెట్ వెనుక ఉన్న సూత్రధారుల అంతు చూడండి. లేనిపక్షంలో బీజేపీయే జోక్యం చేసుకుంటుంది. బీజేపీయే పాతబస్తీలో వేలాది మంది హిందూ రక్షక దళాలను ఏర్పాటు చేసి కవాతు నిర్వహిస్తాం. అదే జరిగితే యుద్ధం మొదలైనట్లే. అవసరమైతే నేనే స్వయంగా పాతబస్తీలో పాగా వేస్తా. హిందువులను, వారి పిల్లలను కాపాడుకుంటాం. శాంతి భద్రతల సమస్య వస్తే దానికి ముఖ్యమంత్రే బాధ్యత వహించాల్సి ఉంటుంది. సీఎం వెంటనే స్పందించకపోతే చట్టానికి లోబడి కేంద్ర బలగాలను పాతబస్తీలో దించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నా.

# కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు...

హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు. రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధాన్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వేసిన పునాది హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయని చెప్పారు. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం నగరానికే వచ్చాయని, ప్రపంచాన్ని శాసించే చాలా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. 2004–2014 మధ్య అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... మూతపడిన మద్యం దుకాణాలు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. మంగళవారం పోలింగ్**

**నియోజకవర్గంలో నేటి నుంచి మద్యం దుకాణాలు బంద్**

**అమల్లోకి వచ్చిన 144 సెక్షన్, కట్టుదిట్టమైన భద్రత**

**పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడటంపై నిషేధం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ**

**నవంబర్ 14న కౌంటింగ్ రోజు కూడా వైన్ షాపుల మూసివేత**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 11) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివా రం నుంచే కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో, అధికారులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలను మూసివేశారు.

ఆదివారం నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లు, క్లబ్బులు, స్టార్ హోటళ్లలోని బార్లు తెరుచుకోవని అధికారులు స్పష్టం చేశారు. మళ్లీ నవంబర్ 14న ఓట్ల లెక్కింపు సందర్భం గా ఆ రోజు ఉదయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు కూడా మద్యం అమ్మకాలపై నిషేధం కొనసాగుతుందని తెలిపారు. ఎక్సైజ్ చట్టం 1968, సెక్షన్ 20 ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా, నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించారు. దీని ప్రకారం, పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురి కంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడంపై నిషేధం ఉంటుంది. ఓట్ల లెక్కింపు రోజున బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చడం కూడా నిబంధనలకు విరుద్ధమని అధికారులు హెచ్చ రించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నిక అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్మాత్మకంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున నవీన్ యాదవ్, సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. నగరంలో తమ బలాన్ని చాటుకోవాలని కాంగ్రెస్, పట్టు నిలుపుకోవాలని బీఆర్ఎస్, మరింత బలపడాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తుండటంతో ఈ ఉప ఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## టెలివిజన్ కార్మికులకు అండగా ఉంటాం



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు "ఎంటర్‌టైన్‌మెంట్ రంగం" కీలక చోదక శక్తిగా మారిందని, ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించేందుకు టెలివిజన్ కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయం, సందర్భం లేకుండా ఎంతో కష్టపడతారని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. రాష్ట్రంలో టెలివిజన్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ముఖ్యంగా కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రతా సమస్యలపై తమ ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని, వారి పట్ల సీఎం రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా ఉన్నారని వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సంఘం ప్రతినిధులు సురేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## !జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించబోతున్నారు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే రెండేండ్లలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం చూసి వణుకు పుడుతోంది. సినీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది బీఆర్ఎస్ నియంతృత్వ పాలన, అవినీతి భరించ లేక ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చీకొట్టినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి చేసిన అభివృద్ధి జూబ్లీ హిల్స్ లో ఎక్కడ కనిపించడం లేదు బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారి గుట్టు జూబ్లీ హిల్స్ లోనూ నడుస్తుంది కిషన్ రెడీ కేసిఆర్ మైత్రి తెలియంది కాదు బీసీలకు 42 శాతం రిజర్వేషనులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అడ్డుకుంది బీజేపీ బిఆర్ ఎస్ బీజేపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీదే విజయం మాగంటి గోపినాథ్ తల్లి ఆవేదన కు కేటీఆర్ జవాబు చెప్పాలి మాగంటి గోపినాథ్ కొడుకు కు సంధించిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలి నవీన్ యాదవ్ మీద ఒక్క కేసు హరీష్ రావు చూపిస్తే దేనికైనా సిద్ధం.

వెలుతురు

## ఆరుట్ల గ్రామంలో విద్యుత్ స్తంభాన్ని లారి ఢీ కొట్టడంతో కింద పడిపోయిన స్థంభం తప్పిన ప్రమాదం

**విరిగిపడ్డ స్తంభాన్ని పరిశీలించిన ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్**



**మంచాల వెలుతురు నవంబర్ 09:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని పిసి తండా రోడ్డు ఎల్లమ్మ గుడి దగ్గర సిమెంట్ లారి డ్రైవర్ అజాగ్రత్త వల్ల విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడం తో స్తంభం విరిగిపడి విరిగి కింద పడిపోయింది ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ విరిగిపడ్డ స్తంభాన్ని పరిశీలించి విద్యుత్ అధి కారులకు సమాచారం అందజేశారు వెంటనే స్పందించిన విద్యుత్ అధి కారులు మరమ్మతులు చేపట్టారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పిసి తండా రోడ్డు ఎల్లమ్మ గుడి దగ్గర ప్రజల సంచారం ఎక్కువ ఉంటుంది అన్నారు లారీ స్తంభాన్ని ఢీ కొన్న సమయంలో ప్రజలు ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అన్నారు లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం జరిగింది అజాగ్రత్త వల్ల విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా గళం దామెర భూపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓయూ బీసీ విద్యార్థి జేఏసీ మద్దతు



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**

నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్క బీసీ విద్యార్థి పని చేయాలనీ లింగంగౌడ్ పిలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న మన బీసీ బిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్క బీసీ విద్యార్థి కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ పార్టీలకు,కులాలకు అతీతంగా బీసీ విద్యార్థులందరూ ఏకమై మన బహుజన బిడ్డను గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని అన్నారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉంటే కేవలం నవీన్ యాదవ్ ఒక్కరే బీసీ నని ఆయన గెలుపుతోనే బీసీల భవిష్యత్ మారుతుందన్నారు. యువకుడు విద్యావంతుణ్ణి గెలిపించుకొని జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి అక్కడ ఉన్నటువంటి ప్రజలు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోల్లేపల్లి స్వామి తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ మహేష్ లింగాల మహేష్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మాకు గోడల్లేవు గోడలు పగలగొట్టడమే మా పని

**- సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**

నవంబర్ 22 న యూత్ లిటరేచర్ ఫెస్టివల్ జరుపనున్నట్లు సమూహ కార్యవర్గ సమావేశం జరిగింది వెబ్సైట్ ఓపెనింగ్ చేశారు ఈరోజు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత్రి కాత్యాయని విద్మేహి పాల్గొని ఇప్పుడు కళలేం చేయాలి? కలాలేం చేయాలి? దిశా నిర్దేశనం చేయనున్నారు కవులు కళాకారులు రచయితలు తమ సృజనకు పదును పెట్టాలి ఈ సాహిత్య ఉత్సవాల్లో భాగం అవ్వండి ఈ సందర్భంగా భూపతి మాట్లాడుతూ “సెక్యులర్” అనే పదం కేవలం ఒక రాజ్యాంగ పదం మాత్రమే కాదు అది ఈ దేశపు జీవనాడి అని అన్నారు నేడు ఆ విలువలు ప్రమాదంలో పడ్డాయి రచయితలు ఎప్పుడు ప్రతిపక్షమే ఎక్కడైతే మనుషుల మధ్య విభజన రేఖలు గీసి అడ్డుగోడల్ని కడుతున్న చోట వాటిని ఛేదించాల్సిన బాధ్యత రచయితలదే.. కళాకారుల దే అని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తూ ఉన్నది అదే యువతను మతతత్వ, కులతత్వ శక్తుల బారిన పడకుండా వారిని విశాల మానవతా వాదం వైపు నడిపించడము అనేది ఒక ప్రధాన కర్తవ్యంగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ కె ప్రభాకర్ మాట్లాడుతూ .. నేటి సమాజంలో యువతను మొద్దు బార్చి, దుర్భల పరిచే ప్రయత్నాలు అనేకం జరుగుతున్నాయి వ్యాపార మార్కెట్ శక్తులు వారిని కేవలం వినియోగదారులు గా మార్చుస్తుంటే రాజకీయ శక్తులు వారిని పావులుగా వాడు కుంటున్నాయి ప్రశ్నించాల్సిన గొంతుకలు మౌనం దాల్చేలా లేదా వాటిని అనుసరించేలా చేస్తున్నారు ఈరోజు ఈరోజు యువతకు కావాల్సింది వినోదం కాదు విచారణ, వివేచన వారికి కావాల్సింది ,భ్రమలు కాదు వాస్తవికత పట్ల అవగాహన ఈ రకమైన సాహిత్య ఉత్సవాలు యువత తమ చుట్టూ ఉన్న సమాజాన్ని విమర్శనాత్మకంగా చూసే చూపును అందిస్తాయి ప్రశ్నించే తత్వాన్ని ప్రతిఫలిస్తుంది పుస్తకాలు పరిచయ వేదికే కాదు ఒక ప్రత్యామ్నాయ ఆలోచన విధానానికి ఈ వేదిక పునాది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పసునూరు రవీందర్ ,సామిడి జగన్ రెడ్డి ,మెర్సీ మార్గరేట్టు,స్కైబాబ యువరాణి, నాళేశ్వరం శంకరం మోత్కురు శ్రీనివాస్, శ్రీనీధి తదితరులు

## ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ -2025 బ్రోచర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 09:**



జీవీఆర్ కరాటే ఆకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో 20వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాచిగూడ లోని కార్పొరేటర్ కార్యాలయంలో కరాటే చాంపియన్ షిప్ బ్రోచర్ ను కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాటే అనేది పిల్లలకు స్ఫూర్తిని కలిగించడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఒక మంచి వేదిక లభిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, కరాటే మాస్టర్ ప్రవీణ్ చారి, ప్రదీప్, కరీం, బీజేపీ నేతలు లావణ్య, బి.భీమ్ రాజ్, ఎస్.రవియాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో రోబో హైటెక్ బాడీ మసాజ్ క్యాంప్

**- రోబో హైటెక్ బాడీ మసాజ్ చేయించుకున్న తర్వాత బాడీ అంతా రిలీఫ్ గా ఉంటుంది**

**- మసాజ్ చేయించుకున్న గ్రామస్తులు**

**మంచాల వెలుతురు నవంబర్ 09:**





ముంచాల మండలం ఆరుట్ల గ్రామంలో చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో రోబో హైటెక్ బాడీ మసాజ్ క్యాంప్ ని ర్వహించారు ఈ సందర్భంగా ఆరుట్ల గ్రామానికి చెందిన దాదాపు100 మంది పైగా బాడీ మసాజ్ చేయించుకున్నారు ఈ సందర్భంగా మసాజ్ క్యాంప్ అధ్యాపకుడు చేన్న బత్తిని తిరుమలేష్ మాట్లాడుతూ రోబో హైటెక్ బాడీ మసాజ్ చేయించుకోవడం వ లన మోకాళ్ల నొప్పులు నడుము నొప్పులు మెడ నొప్పులు కీళ్ల నొప్పులు కండరాల నొప్పులు వేడి ఉన్న శరీరంలో ఎలాంటి నొప్పులు ఉన్న పది నిమిషాల్లో రక్తం సర్కులేషన్ అయి బాడీ మొత్తం రిలీఫ్ గా ఉంటుంది అన్నారు మా దగ్గర మసాజ్ చేయించుకున్న వారికి ఒక సంవత్సరం వరకు రిలీఫ్ గా ఉంటుంది రక్తం సర్కులేషన్ బాగా జరుగుతుంది ఇలాంటి నొప్పులు రాకుండా మా మసాజ్ పని చేస్తుంది అన్నారు 20 సంవత్సరాల వయస్సు నుండి 80 సంవత్సరాల వయస్సు వరకు మేము బాడీ మసాజ్ చేస్తామన్నారు ఈ సందర్భంగా బాడీ మసాజ్ చేయించుకున్న వారు మాట్లాడుతూ మసాజ్ చేయించుకున్న తర్వాత మా శరీరం చాలా రిలీఫ్ గా ఉన్నది అన్నారు గ్రామీణ ప్రాంతమైన ఆరుట్ల గ్రామం లో రోబో హైటెక్ బాడీ మసాజ్ చేసే మిషన్లు ఏర్పాటు చేసి క్యాంపు నిర్వహిస్తున్న తిరుమలేష్ కు ఆరుట్ల గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మీ తోబుట్టువులా ఏ సమస్య వచ్చినా స్పందించి పనిచేస్తా..

**- కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వనభోజనాలలో మధుయాష్కి గౌడ్**

**హయత్ నగర్ వెలుతురు నవంబర్ 09:**





కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్లోని హరిణ వనస్థలి నేషనల్ పార్క్ లో జరిగిన వనభోజన మహోత్సవంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.ం ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ ప్రాంతాలుగా ఏపీ, తెలంగాణ విడిపోయినప్పటికీ నగరంలో నివసించే వారందరూ స్థానికులేనని, అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నామని.. సెటిలర్స్ అనే పదం ఎవరూ వాడకూడదన్నారు. వారందరిని తోబుట్టువులా భావించి ఏ ఆపద వచ్చిన స్పందించి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కులస్తులు తాము నివసించే కాలనీలలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే.. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అవకాశాన్ని బట్టి విద్యా ఉద్యోగాలలో తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కులస్తులు కోరినట్లుగా సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి, భవనం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి కోరుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, నాయకులు ధనరాజ్ గౌడ్, అఖిల భరత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్ద సత్యనారాయణ, కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని సురేష్ గౌడ్, రాఖీ గౌడ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కొత్త మహేష్ గౌడ్ నరేందర్ గౌడ్, రమణా గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్, న్యాయవాది బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఉద్యోగుల ఉమ్మడి సమావేశం, అభివృద్ధి, ఐక్యతకు కొత్త దిశ

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**



ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల యాదవ ఉద్యోగుల ఉమ్మడి సమావేశం ఫతేమైదాన్ క్లబ్లో యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఎంబి. కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కేవి. కృష్ణయ్య పాల్గొన్నారు. సమావేశంలో ఉమ్మడి రాష్ట్ర యాదవ్ ఉద్యోగుల ప్రతినిధులు యాదవ్ సమాజ అభివృద్ధి, ఉద్యోగుల పరస్పర సహకారం, విద్యార్థులకు ఉచిత గ్రూప్ కోచింగ్ సహాయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ, ఆంధ్రా యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ, మరియు భారత్ స్థాయి తాత్కాలిక కమిటీ (YES - Bharat) లను ఏర్పాటు చేశారు. YES - Bharat (Yadav Employees Society - Bharat) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న యాదవ్ ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకురావడం, సమాజ అభివృద్ధి, విద్యా విస్తరణ, మరియు యువత సాధికారత లక్ష్యాల దిశగా “YES Bharat” సంస్థను స్థాపించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సచివాలయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, ఆంధ్రా యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్, పాలేల రామాంజనేయులు యాదవ్, మర్రి ప్రభాకర్, ప్రసాద్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు (YES-TG): గౌరవ అధ్యక్షులు: ఎంబి. కృష్ణ యాదవ్, అధ్యక్షుడు: పంతులు హరికృష్ణ, కార్యదర్శి: శ్రీధర్ యాదవ్, ఉపాధ్యక్షులు: రాధాకృష్ణ యాదవ్, ఆర్థిక కార్యదర్శి: పేరయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీ: మల్లికార్జున యాదవ్, అడిషనల్ జనరల్ సెక్రటరీ: రవి యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి: కిషోర్ యాదవ్, మహిళా విభాగ బాధ్యులు: ఉమా రాణి యాదవ్, డా. ప్రణీత యాదవ్, ఆపూర్వ యాదవ్, దేశవ్యాప్త యాదవ్ ఉద్యోగుల సమన్వయ కమిటీ – YES - Bharat (Yadav Employees Society - Bharat) సంఘ కార్యవర్గం: అధ్యక్షుడు: కేవి. కృష్ణయ్య, సెక్రటరీ జనరల్: ఎంబి. కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు: వెంకటేశ్వర్లు యాదవ్, ప్రచార కార్యదర్శి: రామాంజనేయులు యాదవ్, ప్రధాన విద్యా సలహాదారు: గణేష్ యాదవ్, కార్యదర్శి: పంతులు హరికృష్ణ యాదవ్, సంయుక్త కార్యదర్శి: పీరయ్య యాదవ్, సమన్వయ కార్యదర్శి: ప్రసాద్ రావు బాబు, చీఫ్ అడ్వైజర్: ఆకుల రామకృష్ణ, ముఖ్య కార్యవర్గ సభ్యులు: శ్రీధర్ యాదవ్, ఉమా రాణి యాదవ్, మర్రి ప్రభాకర్, ఈ సమావేశం ద్వారా యాదవ్ ఉద్యోగుల మధ్య సమన్వయం, ఐక్యత, సామాజిక–విద్యా అభివృద్ధికు కొత్త దిశ లభిస్తుందని, సమాజ అభివృద్ధిలో యాదవ్ ఉద్యోగులు స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తారని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తదుపరి YES - Bharat జాతీయ సమావేశంను దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్వహించాలని నిర్ణయించగా, సంస్థ యొక్క ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.



## ఆధునిక జీవితంలోని ఐదు ఆపదలను ఎదుర్కోవడానికి 5కే పరుగును ప్రారంభించిన డీసీపీ శిల్పవల్లి

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 9:**



నేటి యువతలో పెరుగుతున్న సామాజిక మరియు జీవనశైలి సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి, స్లేట్ ది స్కూల్ ఆదివారం నెక్లెస్ రోడ్‌లో "స్లేట్ స్మార్ట్ స్టార్ట్ 5కే రన్ – ఎగైనెస్ట్ 5 పిట్ఫాల్స్, వన్ మిషన్" నిర్వహించింది. యువత మరియు కుటుంబాలను ప్రభావితం చేసే ఐదు ముఖ్యమైన సమస్యలను హైలైట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం – బెట్టింగ్, లోన్ యాప్‌లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనం మరియు రొటీన్ ఆధారిత అభ్యాసం. జల విహార్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, పాఠశాల డైరెక్టర్ అమర్‌నాథ్ వాసిరెడ్డి మరియు బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రావుతో కలిసి ఈ పరుగును ప్రారంభించారు. నెక్లెస్ రోడ్ నుండి పీపుల్స్ ప్లాజా వరకు వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ, ఆధునిక సమాజం, ముఖ్యంగా యువత, వారి ఆరోగ్యం, స్థిరత్వం మరియు భవిష్యత్తుకు ముప్పు కలిగించే హానికరమైన అలవాట్లు మరియు డిజిటల్ పరధ్యానాల ప్రభావానికి గురవుతున్నారని అన్నారు. ఇది చాలా కీలకమని ఆమె నొక్కి చెప్పారు. జూదం, దోపిడీ రుణ యాప్‌లు, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనం మరియు బట్టబయలు చేసే విద్య అనే ఐదు విధ్వంసక ధోరణులను అరికట్టడానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు సమాజం కలిసి పనిచేయాలి – పిల్లల సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి. ఆరోగ్యకరమైన, తెలివైన మరియు మరింత బాధ్యతాయుతమైన జీవనశైలిని అవలంబిస్తామని పాల్గొనేవారు ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు



**బషీర్ బాగ్ వెలుతురు 09 నవంబర్ :**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు రాష్ట అధ్యక్షులు సూర ప్రవంతి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట సమాచార కమిషనర్ దేశాల భూపాల్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం హాజరయ్యారు. ఈ రోజు మనందరికీ గర్వకారణమైన రోజు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ స్థాపనకు సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయింది ఒక సంవత్సర కాలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేసింది. మన లక్ష్యం ప్రజలకు ప్రభుత్వం దగ్గర కావాలి ప్రతి పౌరుడు తన హక్కు తెలుసుకోవాలి, పారదర్శకత ప్రజాస్వామ్యానికి ప్రాణం కావాలి గత ఏడాదిలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, ఆలస్యం, లంచగొండితనం వంటి అంశాలపై RTI దరఖాస్తులు సమర్పించాం,ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించాం సేవలను వెలుగులోకి తెచ్చాం ఇక ముందుకు మన లక్ష్యం ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం యువతకు సమాచార హక్కు ఉద్యమంలో భాగం చేయడం ప్రజలకు భారతదేశం సేవలు అందించడంలో ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలవడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఒక కుటుంబ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుంది ఈ నినాదం ఒకటే సమాచారం ప్రజా హక్కు పారదర్శకత మా ధ్యేయం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కాశీ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, వైస్ ప్రసిడెంట్ మల్లపూరాజు ప్రకాష్ పటేల్ రాజశేఖర్,రామకృష్ణ,ముచ్చర్ల మల్లేష్,రమశ్రీ, సౌజన్య, ప్రియ, ప్రవీణ్,రాములు టాలీవుడ్ హీరో ఆవుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...




**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ, ఫేస్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయం 15 వ వార్షికోత్సవం, నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేవాలయంలో నిర్మించిన కల్యాణ మండపం కాలనీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన అరుణ్ గురుస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, యాదవ రెడ్డి, భూమయ్య, అమర్నాథ్ స్వామి, సుధాకర్, పోశెట్టిగౌడ్, నరసింహ రెడ్డి, లింగన్న, గోపాల్ రెడ్డి, సురేష్, సత్యనారాయణ, సాయి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల క్యాన్ల పంపిణీ

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 09:**



కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గద్దపాక డెయిరీ సభ్యులకు పాలక్యాండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గద్దపాకలో మహిళల ఆధ్వర్యంలో పాలకేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో మూలపడ్డ పాల కేంద్రాన్ని మళ్లీ తెరిచి మహిళల ఆధ్వర్యంలో పాల సేకరణ చేస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న అధ్యక్షులు, పాలకవర్గాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షురాలు జక్కుల పద్మ, నిర్వాహకులు పలకల శ్యాంసుందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లైన్ క్లియరెన్స్‌లు ఇవ్వాల్సిందే!



- టర్న్‌కి పద్ధతిలో పని చేస్తున్న వాళ్లకు సెక్షన్ కాంట్రాక్టర్లుగా అవకాశం కల్పించాలి
- తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**

'ప్రైవేటు కాంట్రాక్టర్లు విద్యుత్ పనులు పూర్తి చేయాలంటే ఎల్సీ(లైన్ క్లియరెన్స్) తీసుకోవడం కష్టంగా మారింది. గత ప్రభుత్వంలోనూ తామెన్నడూ ఇలాంటి ఇబ్బందులను చూడలేదు. విద్యుత్ పనులను సకాలంలో పూర్తి చేయా లంటే కోరిన వెంటనే ఎల్సీ ఇవ్వాలి' అని తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. అంతేకాకుండా విద్యుత్ సంస్థల్లో ఏళ్ల తరబడి టర్న్‌కి పద్ధతిలో పని చేస్తున్న వాళ్లకు సెక్షన్ కాంట్రాక్టర్లుగా అవకాశం కల్పించాలని కోరింది. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడ కిన్నెర గ్రాండ్‌లో అధ్యక్షుడు జీసీరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్యుత్ స్టోర్స్‌లో అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉండటం లేదని, వినియోగదారులు ఛార్జీలు చెల్లించినప్పటికీ..మెటీరియల్ సరఫరాలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందని ఆరోపించింది. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని, లేదంటనే కాంట్రాక్టర్లంతా రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కూడా వెనుకాడబోరని హెచ్చరించింది. క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసినా..లైన్ క్లియరెన్స్ ఇవ్వక పోవడంతో వినియోగదారుల నుంచి కాంట్రాక్టర్లకు తీవ్ర ఒత్తిడి ఎదురవుతోందని ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధిలో భాగంగా తామంతా కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తామని, నిరుద్యోగులకు సహకరించాల్సిన యాజమాన్యం ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆలూరి మహేందర్, నామిని వెంకటేష్ నేత, రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు ఎస్.నాగ య్య, మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎ. మహేందర్, అధ్యక్షుడు ఎం.కనకాచారి, ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రదీప్‌రెడ్డి, కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు వి.సత్యనారాయణ, వి.నవీన్, సంయుక్త కార్యదర్శి గణేష్, నరేందర్‌రెడ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం చేస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్...

- ఈ ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ నేతలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి...ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..
- అభివృద్ధి, సంక్షేమాలే కాంగ్రెస్ ఎజెండా...
- చేతి గుర్తుకే ఓటేయండి ప్రజా సర్కారును భారీ మెజార్టీతో దీవించండి..మంత్రి జూపల్లి కృష్ణారావు..

**కూకట్ పల్లి నవంబర్ 9 వెలుతురు:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చివరి రోజు కావడంతో ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని పెద్ద ఎత్తున నాయకులు, మహిళలతో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, చైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారథి డా. జి. వి వెన్నల గద్దర్ లు హాజరై పాదయాత్ర చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి హస్తం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోకి నెట్టేసినా, రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యావేత్త, యువకుడైన నవీన్ యాదవ్ కి టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంటే బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. 22 నెలలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి అని నేతలు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున ర్యాలీకి స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీగా హాజరయ్యారు.

## అజిలాపురం గ్రామంలో మాదగోని వెంకటేష్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్







**మర్రిగూడ వెలుతురు నవంబర్ 09:**

మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మాదగోని వెంకటేష్ గౌడ్, యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఉదయం నూతన ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు ఇంటి పైనుండి ఉన్న విద్యుత్ తీగలు తగిలి వెంకటేష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, అజిలాపురం గ్రామంలో మాదగోని వెంకటేష్ గౌడ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ తరువాత అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది, వారితోపాటు వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పాల్గొన్నారు

## సమాజంలో చైతన్యం కలిగించేవే రచనలు

- డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ రచించిన అపురూప అమెరికా పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**యాదగిరిగుట్ట , నవంబర్ 9 ( వెలుతురు )**





రచయితలు చేసే ఏ రచన అయినా సమాజంలో చైతన్య కలిగించే విధంగా ఉండాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పి నరసింహ రావు అన్నారు. భువనగిరికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ రచించిన అపురూప అమెరికా అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎస్ కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలోని మంచి చెడులను ఎప్పటికప్పుడు రచనల ద్వారా ఎత్తిచూపాలని అన్నారు. రచయితలపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందని, సమాజాన్ని మంచి వైపుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ గేయ రచయితగా, వ్యాస రచయితగా అనేక అద్భుతమైన రచనలు చేస్తున్నారని అన్నారు . అపురూప అమెరికా అనే పుస్తకం ద్వారా అమెరికాలోని అనేక అంశాలను ఆయన వివరించారని అన్నారు. మానవ సంబంధాలతో పాటు అమెరికాలో ఉండేటటువంటి అనేక కోణాలను ఆయన సుతి మెత్తగా స్పృశించారని అన్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ కస్తూరి లక్ష్మీనారాయణ రచన వ్యాసాంగాన్ని అభినందించారు . లక్ష్మీనారాయణ కుమారులు కూతురు కూడా ఆయన అడుగుజాడల్లో ముందుకు నడుస్తూ సమాజంలో ప్రముఖులుగా మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్నారని అన్నారు. వీరి కుటుంబంలో ఎక్కువ మంది డాక్టర్లు ఉన్నారని ఇటు వైద్యులుగా అటు సమాజసేవకులుగా ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. తండ్రి బాటను అనుసరిస్తూ వారి పిల్లలు కూడా ఇదే రకంగా అనేక రకాల సేవా కార్యక్రమాల్లో ముందుకు కొనసాగడం, తండ్రికి తగ్గ పిల్లలు అనిపించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటు వైద్యరంగంలో సేవలందించడంతోపాటు అటు సాహిత్య రంగంలో కూడా ఎంతో మక్కువతో ముందుకు కొనసాగుతున్నానని అన్నారు. తన సతీమణి కుటుంబ సభ్యులు మిత్రులు అందరి సహకారం అభిమానంతో ఆదరణతో తాను రచయితగా విజయవంతం అయ్యానని అన్నారు. మున్ముందు అందరి సహకారంతో మరిన్ని మంచి రచనలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ తన పుస్తకాన్ని దేవసాని సుదర్శనం వజ్రమ్మ దంపతులకు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా రచయితను పలువురు సాహితీవేత్తలు, స్థానికులు , వివిధ రంగాల ప్రముఖులు శాలువాలతో సత్కరించి అభినందించారు. డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను యాదగిరిగుట్ట రచయితలు, జర్నలిస్టుల పక్షాన యాదగిరి న్యూస్ ఎడిటర్ కైరం కొండ నవీన్ కుమార్ , ప్రముఖ న్యాయవాది, కవి కొన్నె వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు పుట్ట హనుమంత్ , జర్నలిస్టులు హరిబాబు, బద్ద అమర్నాథ్, రాము , సదా ప్రసాద్ తదితరులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె ఎల్ ఎన్ ప్రసాద్ , డాక్టర్ మైథిలి తదితరుల తో పాటు రచయితలు సాహితీ ప్రియులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చారకొండ నూతన ఎస్ఐగా వీరబాబు పదవి బాధ్యతలు

**వెలుతురు, చారకొండ నవంబర్ 09 :**

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా పి.వీర బాబు ఆదివారం బాధ్యతలు స్వీకరిం చారు. సాధారణ బదిలీలలో భాగంగా చారకొండ మండలం ఎస్ఐగా బదిలీ కా వడంతో...గతంలో ఇక్కడ పనిచేసిన శంషుద్దీన్ ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్ర త పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్ర మాలైన జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. నూత న ఎస్సైకు పోలీస్ సిబ్బంది, మండల నాయకులు, ప్రజలు శు భాకాంక్షలు తెలిపారు.

## చలమల్ల శ్రీనివాస్ కుటుంబానికి సిరిపురం బిజెపి గ్రామ శాఖ తరుపున ఆర్థిక సహాయం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 09:**
ఇటీవల కాలంలో చల్లమల్ల శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ దురదృష్టకర సందర్భంలో,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేస్తు కుటుంబ సభ్యులకు బిజెపి కార్యకర్తలు అభిమానులు పోగుచేసిన 43100/-రూపాయల నగదును బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ళ సంజీవరెడ్డి మరియు మునిపంపుల మాజీ ఎంపీటీసీ,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ రామన్నపేట కన్నెకంటి వెంకటేశ్వరాచారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ,రాపోలు విశ్వనాథం,బడుగు యాదగిరి(అద్వానీ),గుంటోజు కృష్ణమాచారి,అప్పం మురళి,పొట్టబత్తుల వెంకటేష్,అందె నాగమల్లేశ్వరరావు,చల్లమల్ల మల్లేష్,చలమల్ల సత్యనారాయణ,చలమల్ల గణేష్,చలమల్ల నరేష్,తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల అంశంపై పాల్వంచ కార్టూన్..

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 09:**



బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల వద్ద తీవ్రంగా ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా మరో సమస్యను ( కోతులు ) కూడా ఎత్తి చూపుతూ రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, కవి, ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ వేసిన కార్టూన్ ఆలోచింపజేసేదిగా ఉంది. ముఖ్యమైన ప్రాంతాలైన బడులు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, ఆట సలాలు తదితర జనావాస ప్రాంతాలలో కుక్కలను, నిబంధనల ప్రకారం కట్టడి చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆర్డర్ వేయడం మంచి నిర్ణయమని హరికిషన్ అన్నారు. అదే విధంగా తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో కుక్కల సమస్యతో పాటు కోతుల సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ సమస్యకు కూడా నిబందనల ప్రకారం పరిష్కారం చూపాలని ఈ వ్యంగ్య చిత్రం ద్వారా కోరుతున్నానని సహృదయంతో కోర్టులు ప్రభుత్వాలు తగిన నిష్ణయం తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణలో ఇది కూడా సముచితమైన అంశంగా చూడాలని హరికిషన్ కోరారు

– పాల్వంచ హరికిషన్ కవి, కార్టూనిస్టు
రామన్నపేట

## అకాల వర్షాలకు వరి పంట నష్టం



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 09 :**
నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో చెరువు కింద ఆయకట్టు వద్ద చేతికందిన వరి పంట వరద దాటికి నష్టం వాటిల్లిందని స్థానిక రైతులు వాపోయారు. చెరువు వరద నీరు ఇప్పటికీ తమ పొలాల్లో నుంచి ప్రవహిస్తోందని రైతులు లింగమేష్, లతీఫ్, వడ్ల నర్సింలు, దొడ్ల సాయిలు, మస్కూరి లింగన్న నేడు తెలిపారు. మొత్తం 30 ఎకరాలు వరద నీటిలో మునగగా,10 ఎకరాలు పూర్తిగా నష్టమైందని చెప్పారు. అయితే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## జహీరాబాద్ రూరల్ పోలీసులు పేకాట స్థావరంపై దాడి.. నలుగురు అరెస్ట్



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09 :**
నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామ శివారులో డైమండ్ హెూటల్ వెనుక ఉన్న మ్యాంగో ఫామ్ హౌస్ సమీపంలోని ఓపెన్ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో జహీరాబాద్ రూరల్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ రైడ్‌లో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.6,890 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సుమోటో కేసు నమోదు చేసినట్లు రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.కాశీనాథ్ తెలిపారు. పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు సమాజానికి హానికరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ ఎం. కాశీ నాథ్ హెచ్చరించారు.

## భూసార పరీక్ష ప్రదర్శనతో రైతుల్లో శాస్త్రీయ చైతన్యం

**- హెూతి-బి, హుగ్గెలి గ్రామాల్లో మల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థుల వినూత్న కార్యక్రమం...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హెూతి-బి మరియు హుగ్గెలి గ్రామాల్లో మల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థులు డీడీఎస్-కృషి విజ్ఞాన్ కేంద్రం (డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ – కేవీకే) సహకారంతో భూసార పరీక్షపై ఆచరణాత్మక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నాలుగు నెలలుగా గ్రామాల్లో నివసిస్తూ రైతులతో కలిసి వివిధ వ్యవసాయ పద్ధతులపై అనుభవజ్ఞానం సంపాదిస్తున్నామని తెలిపారు. రైతులకు నేల ఆరోగ్యం తెలుసుకోవడంలో భూసార పరీక్ష కీలకమని, దీనిద్వారా నేలలోని పోషకాలు, pH స్థాయి, లవణీయత వంటి వివరాలు తెలుసుకొని సరైన ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడులు పెంచవచ్చని వివరించారు. పరీక్షను పంటలు లేని వేసవికాలంలో చేయడం ఉత్తమమని, రసాయన ఎరువులు వేసిన 45 రోజుల లోపు నమూనాలు తీయకూడదని, ప్రతి రెండేళ్లకు ఒకసారి పరీక్ష చేయించుకోవడం రైతుల ప్రయోజనానికి దోహదం చేస్తుందని సూచించారు. నమూనా సేకరణ పద్ధతులపై కూడా విద్యార్థులు వివరించారు. పొలంలోని వివిధ ప్రదేశాల నుంచి "W" ఆకారంలో నమూనాలు సేకరించాలి. సమస్యాత్మక భూముల్లో "V" ఆకారంలో వేర్వేరు లోతుల్లో నమూనాలు తీయాలని తెలిపారు. నమూనాలను ప్లాస్టిక్ బకెట్‌లో కలపడం మంచిదని, లోహ వస్తువులు మట్టిని కలుషితం చేసే ప్రమాదం ఉందని చెప్పారు. తడి మట్టి నమూనాలను నీడలో ఆరబెట్టి పరీక్షా కేంద్రాలకు పంపడం అవసరమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్-కేవీకే నిపుణులు, మల్లారెడ్డి విశ్వవిద్యాలయ బృందం, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవానికి సర్వం సిద్ధం






**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 09 :**
సంగారెడ్డి :- నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించే కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి సర్వం సిద్ధమైనట్లు ఆలయ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మార్కండేయ మహాదేవాలయ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహిళల సామూహిక దీపోత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుండగా, లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ చే శివుడి ప్రత్యేక ఆకృతిలో రంగవల్లులు,సాంస్కృత కార్యక్రమాలు పేరిణి తాండవం,భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయి.



వైదిక నిర్వహణ
పురోహిత సార్వభౌమ శత ప్రతిష్టాచార్య
మలమంచి గురు రాజు శర్మ
చండీ ఉపాసకులు,పురోహితుల బృందం
నారాయణ్ ఖేడ్



**నందాల పండరి**
**పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు**

మార్కండేయుడి ఆరాధన అనేది ముఖ్యంగా శివుని భక్తి మరియు మరణాన్ని జయించిన మార్కండేయుడి కథపై ఆధారపడి ఉంటుంది. మార్కండేయుడు తన 16వ ఏట మరణాన్ని తప్పించుకోవడానికి శివుడిని తీవ్రంగా పూజించాడు, ఇది శివుడిని కదిలించి అతనికి అమరత్వాన్ని (చిరంజీవి) ఇచ్చేలా చేసింది. ఈ ఆరాధనలో శివ భక్తితోపాటు అచంచల విశ్వాసం, పట్టుదల మరియు కోరికలు నెరవేర్చుకోవాలనే సంకల్పం ఉంటాయి.



**చిప్ప అనంతం**
**పద్మశాలి సంఘం కోశాధికారి**

మానవ జన్మ సార్థకత సత్కర్మలు,ధర్మ నిర్వహణ, జ్ఞానార్జన, మరియు పరమాత్మ సాన్నిధ్యం పొందడంలో ఉంది. ఇది కేవలం సంసార సుఖాల కోసం కాదని, మనకు లభించిన ఈ అరుదైన, అత్యున్నతమైన జన్మను పరమాత్మ సాధనకు ఉపయోగించుకోవాలి. మానవ జీవితం ద్వారా మంచి చెడులను గ్రహించి జీవించడం,అనకు చేతనైన సహాయం ఇతరులకు చేయడం ద్వారానే ఈ జన్మకు సార్థకత చేకూరుతుంది.




**గన్నాల నర్సింలు**
**పద్మశాలి సంఘం అధ్యక్షులు.**

కార్తీక దీపోత్సవం ఆధ్యాత్మిక జ్ఞానానికి,పాప నివారణకు, దీర్ఘాయువుకు ప్రాముఖ్యతనిస్తుంది. ఈ పండుగలో దీపాలు వెలిగించడం, శివకేశవులను పూజించడం వంటివి చేస్తారు. కుటుంబ బంధాలను బలపరుస్తుంది, సామాజిక సామరస్యాన్ని పెంచుతుంది మరియు జీవితంలో కాంతి, సానుకూలత, మంచితనాన్ని గుర్తు చేస్తుంది.

## 2004 -14 స్మశానాలకు స్వర్ణయుగం కాదా..? రేవంత్ రెడ్డిని నిలదీసిన జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు న్యూస్ నవంబర్ 09:**



2004 నుంచి 2014 వరకు స్వర్ణ యుగమట.. కొంచెమన్న సిగ్గుండాలి రేవంత్ రెడ్డికి మాట్లాడడానికి అని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. 2004 -14 దేనికి స్వర్ణయుగం? స్మశానాలకు స్వర్ణయుగం కాదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. టీడీపీ, కాంగ్రెస్ పాలనలో పాలమూరులో ఆకలి చావులు చోటు చేసుకున్నాయి. ఎకరాలు భూములు ఉన్నా వనరులు లేక అడుక్కుతింటూ చంద్రబాబు పాలనలో బస్టాండ్లలో చనిపోయారు. పాలమూరు జిల్లా నాశనం కావడానికి చంద్రబాబే కారణం కదా.. అలాంటి వారి పాలన నీకు నచ్చింది. కొంచెమన్న సోయి ఉండాలి. నల్లగొండ జిల్లాకు ఫ్లోరైడ్ తెచ్చిందేవరు..? ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి లక్షలాది మంది దుబాయ్ ఇతర ప్రాంతాలకు వెళ్లి వలస బతుకు బతుకుతున్నది మీ పార్టీల వల్లే కదా.. సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నవ్. కేసీఆర్ వచ్చిన తర్వాత ఏం జరగలేదు అని అంటున్నవ్. దేశంలో 1000 గురుకుల పాఠశాలలు ఉన్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కార్పొరేట్ స్థాయి విద్యతో పోటీ పడి కేసీఆర్ చదువును అందించారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. ఈ రెండేండ్ల కాలంలో రేవంత్ రెడ్డి ఒక కొత్త పాఠశాల ప్రారంభించారా..? కొత్త ప్రాజెక్టును ప్రారంభం చేశారా..? హైదరాబాద్‌లో కొత్త వంతెనను ప్రారంభం చేశావా..? మేం నిర్మాణం చేసి పూర్తి చేస్తే.. ప్రారంభం చేస్తున్నవ్. అది కేసీఆర్, కేటీఆర్ నిర్మించిందని యాది చేసుకో. హైదరాబాద్ నగర అభివృద్ధి కొరకు ఇప్పటి వరకు రూ. 5 అయినా ఇచ్చావా..? హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని నీ తాతలు పెంచారా..? తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసింది కేసీఆర్, కేటీఆర్ కదా.. తప్పకుండా కేసీఆర్ పదేండ్ల పాలనకు, నీ రెండేండ్ల పాలకు రెఫరెండం అని ఒక్క సభలోనైనా చెప్పాల్సి ఉండే. కేటీఆర్ అభివృద్ధి చూసి ఓటేయమని అంటున్నారు. మరి నువ్వెందుకు అడగడం లేదు అని రేవంత్ రెడ్డిని జగదీశ్ రెడ్డి నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్ చేసిన పనులు ప్రజలు చెప్పుకుంటున్నరు. చర్చించుకుంటున్నరు. సిగ్గుండాలి 24 గంటల కరెంటు ఇచ్చానని దాంతో హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి అని చెప్పడానికి. కేసీఆర్ రాక ముందు, వచ్చిన తర్వాత తెలంగాణ ఎట్ల ఉండే అని చర్చించుకోవాలి. కరెంట్ కోసం పారిశ్రామికవేత్తలు ధర్నా చేశారు కాంగ్రెస్ పాలనలో. ఇందిరా పార్కు వద్ద నువ్వు కూడా మాట్లాడావు కరెంట్ ఇవ్వకపోతే. వారానికి మూడు రోజులు కరెంట్ ఇవ్వకుండా చేసి వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని నాశనం చేశారు. ప్రజలు వలసలు వెళ్లేలా చేశారు. ఆకలి చావులకు గురి చేశారు. చేనేత కార్మికులు మీ దుర్మార్గాల వల్లే చనిపోయారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. 60 వేల కోట్లు మిగులు బడ్జెట్తో కేసీఆర్‌కు రాష్ట్రం అప్పగించారు అంటావా? నీకు చదువు రాకపోతే తెలిసిన వాళ్ళను అడుగు. అప్పటి బడ్జెట్ కూడా అంత లేదు. కేసీఆర్ సీఎం అయ్యే నాటికే మిగులు 300 కోట్లు. దిగిపోయే నాటికి 5 వేల కోట్లు మేము మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పాం. కేసీఆర్ హయంలో ప్రపంచంలో తెలంగాణ చిత్ర పటంలోనే లేదట. ఇంతకన్నా అబద్ధం మరొకటి ఉంటుందా..? ఉమ్మడి రాష్ట్రంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండేది. కేసీఆర్ ప్రయత్నాల వల్ల 2019లోనే 2 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అని జగదీశ్ రెడ్డి వివరించారు.

## హరితహారం మొక్కలు నరికేసిన విద్యుత్ శాఖ అధికారులు



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 09:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండాలో రోడ్డు కిరువైపులా హరితహారం ద్వారా నాటిన మొక్కలు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బలయ్యాయి. విద్యుత్ వైర్లకు తాకుతున్నాయి అన్న సాకుతో రోడ్డు పక్కన నాటిన మొక్కలను మొదటికి నరికివేశారు. లక్షలు వెచ్చించి నాటిన మొక్కలు నిర్లక్ష్యంగా విద్యుత్ అధికారులు తొలగించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని ప్రకటనలు చేస్తుంటే, మరోపక్క అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉన్న చెట్లను తొలగించడ పట్ల మండిపడుతున్నారు.

## నవీన్ యాదవ్ కు ఓయూ బీసీ విద్యార్థి జేఏసీ మద్దతు

**-నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్క బీసీ విద్యార్థి పనిచేయాలి :**

**-బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ పిలుపు**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 09 :**
జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓయూ బీసీ విద్యార్థి జేఏసీ మద్దతుగా నిలుస్తుందని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్క బీసీ విద్యార్థి పనిచేయాలని స్వామి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓయూలో ఆయన మా ట్లాడుతూ... పార్టీలకు, కులాలకు అతీతంగా బీసీ విద్యార్థులందరూ ఏకమై బహుజన బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించి, బీసీల సత్తా చాటాలని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులలో కేవలం నవీన్ యాదవ్ ఒక్కరే బీసీ బిడ్డ అని ఆయన గుర్తుచేశారు. ఈ గెలుపుతో జూబ్లీహిల్స్ లో బీసీల భవిష్యత్ మారుతుందన్నారు. యువకుడు విద్యావంతుణ్ణి గెలిపించుకొని జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి అక్కడ ఉన్నటువంటి ప్రజలు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జేఏసీ చైర్మన్ లింగం గౌడ్, తెలంగా ణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్ చార్జి గోదా రవీందర్, మహేష్, లింగాల మహేష్, అరవింద్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం, సోమజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ కృష్ణ అపార్ట్మెంట్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 09:**

## బోరబండలో కాంగ్రెస్ పార్టీ బారీ ర్యాలీ

**- మంత్రి సీతక్క నేతృత్వంలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు,**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ, ఏమ్మెల్యే లు పాల్గొన్నారు**



**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 09:**
బోరబండలో కాంగ్రెస్ పార్టీ బారీ ర్యాలీ మంత్రి సీతక్క నేతృత్వంలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు, పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఏమ్మెల్యే లు చిక్కుడు వంశీకృష్ణ, నాయిని రాజేందర్ రెడ్డి, రామచంద్రనాయక్, యశస్విని రెడ్డి, మందుల సామెల్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అందుకే రాష్ట్రంలో సంక్షేమము అమలు అవుతుంది సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ బోరబండ డివిజన్లో 25 కోట్ల తో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి రేషన్ కార్డు లేక ఉచిత వైద్యం కూడా అందుకోలేకపోయారు మహిళల వడ్డీ రుణాలు కూడా టిఆర్ఎస్ పెద్దలు మింగేశారు అధికార పార్టీ కాంగ్రెస్ కి ఓటేస్తే అభివృద్ధి మాగంటి మరణం పై కెటిఆర్ సమాధానం చెప్పాలి శవాల మీద దాపరికం ఎందుకు, దోపిడీ బయట పడుతుందనా? ఈ ఉప ఎన్నికల్లో Brs కు బుద్ధి చెప్పండి 11 న కాంగ్రెస్ ను గెలిపించండి బోరబండలో కాంగ్రెస్ పార్టీ బారీ ర్యాలీ మంత్రి సీతక్క నేతృత్వంలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్న ఎంపీ మల్లు రవి, ఏమ్మెల్యే లు చిక్కుడు వంశీకృష్ణ,నాయిని రాజేందర్ రెడ్డి, రామచంద్రనాయక్, యశస్విని రెడ్డి, మందుల సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

**- నవంబర్ 11న రెండో దశ పోలింగ్, 14న ఫలితాల వెల్లడి**
**- తొలి దశలో విపక్షాలకు గట్టి షాక్ తగిలిందన్న ప్రధాని మోదీ**
**- విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనపై అమిత్ షా తీవ్ర విమర్శలు**
**- ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు**
**- రాహుల్ గాంధీ పర్యటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎద్దేవా**

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 9:**
దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలిన సుదీర్ఘ ప్రచారానికి శనివారంతో ముగింపు పలికారు. ఇప్పటికే నవంబర్ 6న జరిగిన తొలి దశ పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక నవంబర్ 11న 122 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో విడత ప్రచారానికి చివరి రోజైన ఆదివారం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనను గుర్తుచేస్తూ, దేశంలోకి చొరబాటుదారులను ఏరివేస్తామని హామీ ఇచ్చారు. తొలి దశ పోలింగ్‌లోనే ప్రజలు విపక్ష 'ఇండియా' కూటమికి 65 వోల్టుల షాక్ ఇచ్చారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాను మళ్లీ వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ఎన్డీఏ కూటమి విజయంపై చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొట్టిపారేశారు. వారి వాదనల్లో ఎలాంటి పస లేదని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ఎన్నికల కమిషన్ సహకరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇక, బిహార్‌లో ప్రచారం ముగిసిన మరుసటి రోజే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో పర్యటించడం విమర్శలకు దారితీసింది. బిహార్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ విషయంపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ 'పిక్నిక్'లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. కీలకమైన సమయంలో బిహార్‌కు దూరంగా ఉండటమంటే విపక్షాలు ఓటమిని అంగీకరించినట్లేనని ఆయన విమర్శించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌ను గెలిపించండి

**- జూబ్లీహిల్స్‌లో అభివృద్ధికి బాటలు వేయండి**
**- జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- పొంగులేటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీకి విశేష స్పందన**





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
గత 12ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదని, ఫలితంగా ఇక్కడ అభివృద్ధి కుంటుపడినందున ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం మంత్రి పొంగులేటి రెహ్మత్ నగర్ డివిజన్‌లోని కార్మికనగర్, బ్రహ్మ శంకర్ నగర్, రామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు, కార్యకర్తలతో మమేకమయ్యారు. సాయంత్రం రెహమత్ నగర్ నుంచి బోరబండ వరకు మంత్రి పొంగులేటి నిర్వహించిన భారీ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ జెండాలు చేతబూని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగలేటి స్ఫూర్తిదాయకంగా ప్రసంగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొంగులేటి ప్రసంగానికి ప్రజలు భారీగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన 23 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఈ ప్రాంతానికి ఎంతో సుపరిచితుడూ, యువకుడైన నవీన్ యాదవ్ కు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన 12 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదు. 10 సంవత్సరాలు బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి చెందిన ఎంఎల్ ఏ ఉన్నాగానీ ఈ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరుకే సంపన్నుల నియోజకవర్గం.. వాస్తవానికి ఇక్కడ మెజారిటీగా ఉన్నది బడుగు, బలహీన, పేదలు నిరుపేదలే.వీళ్ల సంక్షేమాన్ని పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి గారు విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును గుర్తించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రిగారు అందరికీ పేరు పేరున విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లో 2వ నెంబరు కలిగిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీ సంక్షేమానికి, కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని, ఈ ప్రాంతప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం రాదని ఆయన అన్నారు.

# జూబ్లిహిల్స్ లో నవీన్ యాదవ్ గెలిస్తే మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- వచ్చే 10ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది**
**- సినీ కార్మికులకు, టెలివిజన్ రంగం వారికి మా ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది**
**- టెలివిజన్ రంగం వారికి కూడా త్వరలో అవార్డులు ఇవ్వబోతున్నాం**
**- చిత్రపురి సమస్య పరిష్కరిస్తానని మీ కుటుంబ సభ్యునిగా మాటిస్తున్న**
**- మీరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి. మీకు ఏమి కావాలో చేసి పెట్టే బాధ్యత నేను తీసుకుంటా**
**- సినిమాటోగ్రఫీ మంత్రిగా మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని కోరుతున్న**
**- సినీ,టెలివిజన్ రంగం ప్రతినిధుల కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**







**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09:**
బేగంపేట టూరిజం ప్లాజాలో తెలంగాణ టెలివిజన్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్ సినీ కార్మికుల కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో మాజీ కేంద్రమంత్రి వేణు గోపాల చారి, సినీ పరిశ్రమకు చెందిన 38 సంఘాల ప్రతినిధులు, ప్రముఖ నటీనటులు, సినీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సినీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ "మీ అందరికీ కార్తిక మాసం శుభాకాంక్షలు. మీరంతా మా కుటుంబ సభ్యులు. మీ ఆత్మీయ సమ్మేళనానికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా,మీ మనిషిగా ఇక్కడికి రావడం సంతోషంగా ఉన్నది. నవీన్ యాదవ్ గెలిస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. మీ చిత్రపురి సమస్యను తప్పక పరిష్కరిస్తాను. చిన్న నటులకు కూడా అందులో అవకాశం కల్పించాలనే నిర్ణయం తీసుకున్నాం. త్వరలో టెలివిజన్ రంగం వారికి కూడా అవార్డులు ప్రకటించబోతున్నాం. మీరు ఓటు రూపంలో మాకు అండగా ఉండండి, మీకు కావలసిన సహాయాన్ని నేను భరోసా ఇస్తున్నాను. హైదరాబాద్‌కు చిత్ర పరిశ్రమ రావడానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీనే, ప్రోత్సహించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. సినీ కార్మికులు, టెలివిజన్ రంగం నటీనటులు, టెక్నికల్ నిపుణులు అందరికీ మా ప్రభుత్వం అండగా ఉంటుంది. పిలిస్తే పలికే మంత్రిగా నేనున్నాను, మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి రావచ్చు.కాంగ్రెస్ పార్టీ అందరిదీ, అందరినీ ముందుకు తీసుకెళ్లే పార్టీ.సినీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. జూ బ్లీ వి ా ల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మీ కుటుంబ సభ్యునిగా అడుగుతున్న.కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా టెలివిజన్ రంగాన్ని ఆదుకుంటుందనీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా మాటిస్తున్న." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో విస్తృతంగా పర్యటించిన మంత్రి అడ్లూరి

**- సర్వశక్తులు ఒడ్డి... గెలుపే లక్ష్యంగా పావులు**
**- అందరితో మమేకమై... ప్రచారంలో ముందడుగు**



**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 9:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఎస్సీ , ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు సోమాజిగూడ డివిజన్ లో పర్యటించారు. విరామం లేకుండా విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు ఆయనతో కలసి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిశారు. సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ, సుభాష్‌నగర్, అంబేద్కర్ బస్తీ ప్రాంతాల్లో ప్రజలను పలకరించి, నవీన్ యాదవ్ విజయం కోసం మద్దతు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ – "పదేళ్లు పాలించిన నాయకులు బస్తీలను విస్మరించారు. ప్రజల ఇల్లు లేకుండా చేసి ప్రగతి భవన్ కట్టుకున్నారు.. ఫామ్‌హౌస్‌లలో పడుకున్నారు. కానీ మేము ప్రజల మధ్య ఉన్నాం. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది," అని స్పష్టం చేశారు. "జూబ్లీహిల్స్ రూపురేఖలు మార్చే సమయం ఇది. యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలిస్తే అభివృద్ధి కొత్త దిశలో సాగుతుంది. ప్రజల అవసరాలు, పేదల బాధలు తెలుసుకున్న నాయకత్వం ఆయనది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటుంది. ఈ సమయంలో జూబ్లీహిల్స్‌ను రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం," అని చెప్పారు. ప్రజలతో సమావేశమై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ – "ఇక్కడ ఒక ఆధునిక గ్రంథాలయం ఏర్పాటు చేయడం నా బాధ్యత. విద్యార్థులు, యువత అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం. మహిళలకు స్వయం ఉపాధి పథకాలు అందిస్తాం," అని హామీ ఇచ్చారు. ఆదివారం జరిగిన పర్యటనలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలు రోడ్లకు వెళ్లి మంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించారు. పేదల సమస్యలను ప్రత్యక్షంగా ఉన్నారు..ఎన్నికల అనంతరం.. సంబంధిత అధికారులను పిలిచి తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి అడ్లూరి విస్తృత ప్రచారంతో కాంగ్రెస్ శిబిరంలో ఉత్సాహం నెలకొంది. "జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. పదేళ్ల మోసపూరిత పాలనకు చెక్ పెట్టి, ప్రజా నాయకుడైన నవీన్ యాదవ్‌కే గెలుపు కట్టబెట్టబోతున్నారు," అని స్థానిక కాంగ్రెస్ నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు.

# జూబ్లిహిల్స్ ఎన్నికల్లో పాదయాత్ర చేసిన అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. అందులోని ముఖ్యాంశాలు....

మళ్లీ చెబుతున్నా... బీజేపీ అంటేనే హిందువు... హిందువు అంటేనే బీజేపీ

20 శాతం ముస్లింల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్

హిందువుల ఓట్లు అవసరం లేదన్నట్లుగా ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారంటే ఏమనాలి

80 శాతం మంది హిందువుల పక్షాన పోరాడుతోంది బీజేపీయే

హిందూ ఓటు బ్యాంకు దమ్మేందో జూబ్లిహిల్స్ ప్రజలు చూపబోతున్నారు

కేటీఆర్... ఎన్నడూ డ్రగ్స్ తీసుకోలేదని కుటుంబ సమేతంగా భాగ్యలక్ష్మీ అమ్మవారి వద్ద తడిబట్టలతో ప్రమాణం చేసే దమ్ముందా?

రేపు ఉదయంలోపు ప్రమాణం చేయ్...అప్పుడు నేనే మీకు జూబ్లిహిల్స్ ప్రజల పక్షాన అప్పీల్ చేస్తా

అయ్య పేరు చెప్పి గెలిచిన బతుకు కేటీఆర్ ది.... అయ్య లేకుంటే ఆయనను కుక్కలు కూడా దేకవ్

2014కు ముందే తెలంగాణ కోసం, హిందుత్వం కోసం పోరాడితే 60 కేసులు పెట్టారు

7సార్లు జైలుకు పోయి వచ్చిన... నీకు నాతో పోలికా?

గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని చెప్పారు...అదేనెల 25న గోపీనాథ్ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

ఇదిగో ఆధారాలు... కంప్లయింట్ కాపీ పంపిస్తున్నా...

గోపీనాథ్ కొడుకును ఇండియాకు రాకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించిన మాట వాస్తవం

వాటికి సంబంధించిన ఆడియో క్లిప్పింగ్ ను గోపీనాథ్ కుటుంబ సభ్యులు చూపించారు

మాగంటి సునీత తప్పుడు ఆధారాలు చూపించి ఫ్యామిలీ సర్టిఫికేట్ తెచ్చుకుంది

విచారణలో ఆమె తప్పుడు  సమాచారమిచ్చినట్లు తేలడంతో ప్రభుత్వం ఫ్యామిలీ సర్టిఫికేట్ ను రద్దు చేసింది

ఒక ఓటర్ కార్డులో సునీత భర్త పేరు సునీత మనోహర్ అని ఉంది

ఇంకో ఓటర్ కార్డులో సునీత భర్త పేరు మాగంటి గోపీనాథ్ అని ఉంది



ఆ ఆధారాలను, నా దగ్గరున్న సమాచారాన్ని పోలీసులకు పంపించా

కన్నతల్లిని కూడా గోపీనాథ్ ను చూడనీయకుండా ఏఐజీ ఆసుపత్రి యాజమాన్యంతో నోటీసులిప్పించారు

గోపీనాథ్ పై బీఆర్ఎస్ కు ప్రేమ లేనేలేదు

గోపీనాథ్ ఆస్తులను కాజేసేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోంది

అందుకే గోపీనాథ్ ఆస్తులను తారుమారు చేసేందుకు ఈ కుట్రలకు తెరదీశారు

పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే... జూబ్లిహిల్స్ ప్రజల ఇండ్ల పత్రాలను తారుమారు చేసి దోచుకుంటారు

జూబ్లిహిల్స్ లోని పార్కులను కూడా చెరబడతారు జాగ్రత్త

కేటీఆర్ తో కలిసి గోపీనాథ్ ఆస్తుల్లో వాటాకు సీఎం రేవంత్ కుట్ర

అందుకే గోపీనాథ్ మరణం మిస్టరీపై, ఆస్తులపై విచారణ జరపడం లేదు

గోపీనాథ్ సుప్తచేతనావస్థలో ఏఐజీ ఆసుపత్రిలో ఉంటే ఆయన తల్లిని రానీయ్యలే....

మారడానికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ లే

10 ఏళ్లలో రూ.6 లక్షల కోట్లు అప్పు తెచ్చినా కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది

జూబ్లిహిల్స్ లో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేని దుస్థితి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలదే

2 ఏళ్లలోనే రూ.2 లక్షల కోట్ల అప్పు తెచ్చిన కాంగ్రెస్ వాటిని దోచుకోవడమే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు

ప్రభుత్వం వద్ద పైసా లేనప్పుడు అభివృద్ధి ఎలా చేస్తారు? 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారో ప్రజలు ఆలోచించాలి

జూబ్లిహిల్స్ సహా తెలంగాణ అభివృద్ధి జరగాలంటే ఎవరితో సాధ్యమైతదో మీరే ఆలోచించండి

ఇప్పటి వరకు తెలంగాణలో, జూబ్లిహిల్స్ లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే అది కేంద్రం చలువే

కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే...హైదరాబాద్ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం ఖర్చు చేసిన నిధుల వివరాలను వెల్లడించేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది

బీజేపీకి ఓటేసి దీపక్ రెడ్డిని ఆశీర్వదిస్తే...కేంద్రంతో మాట్లాడి జూబ్లిహిల్స్ అభివృద్ధికి నిధులు తీసుకొస్తా



పోరాడే ఏకైక పార్టీ బీజేపీయే

స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి ఒక్క గజం జాగానైనా కబ్జా చేశారా? ఎక్కడైనా కమీషన్లు తీసుకున్నారా?

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై ఉన్నవన్నీ కబ్జాల ఆరోపణలే. కమీషన్లు దండుకోవడమే కదా?

పోలింగ్ రోజు జైశ్రీరాం అంటూ పువ్వు గుర్తుపై ఓటేసి దమ్ము చూపండి

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఔరంగజేబు వారసులు... బీజేపీ శ్రీరాముడి వారసులు...ఎవరు కావాలో తేల్చుకోండి

బస్తీ దవాఖానాలకు, రైల్వేలకు, ట్రిపుల్ ఆర్ కు, రోడ్లకుసహా హైదరాబాద్ అభివృద్ధికి ఇస్తున్న నిధులన్నీ కేంద్రానివే

అయినా ప్రధానమంత్రి ఆఫీస్ నుండి తెలంగాణకు నిధులు రాకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించడం అత్యంత దుర్మార్గం

అసలు సీఎం ఎక్కడైనా రాష్ట్ర నిధులతో భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నిధులు ఖర్చు చేశారా?





ఇదిగో ఆ ఓటర్ కార్డులను మీకు పంపిస్తున్నా...విచారణ జరపాలి

2023 ఎన్నికల అఫిడవిట్ లో మాగంటి సునీతకు చదువుకోలేదని రాసిచ్చారు

2025లో ఎన్నికల అఫిడవిట్ లో టెన్త్ వరకు చదువుకున్నారని రాసిచ్చారు

ఇదిగో ఆధారాలు... విచారణ జరపాలి

గోపీనాథ్ ఆస్తులపై సునీతతో కలిసి కేటీఆర్ కుట్ర చేస్తున్నారు

కానీ అదే ఆసుపత్రిలో 9వ ఫ్లోర్ లో కేటీఆర్, ఆయన సతీమణి తిష్టవేసి ఆస్తులను కాజేసే కుట్రకు తెరదీసింది నిజం కాదా?

అందుకే చెబుతున్నా... కాంగ్రెస్, బీఆర్ఎస్ లను బండకేసి బాదండి

సర్వేలన్నీ తారుమారు కావడం ఖాయం...బీజేపీ గెలుపు తథ్యం

జూబ్లిహిల్స్ ను డ్రగ్స్ కు అడ్డాగా చేసి సర్వనాశనం చేసిన పార్టీ బీఆర్ఎస్

జూబ్లిహిల్స్ లో కనీస సౌకర్యాల్లేక అధ్వాన్నంగా

జూబ్లిహిల్స్ బాగుపడాలంటే కేంద్రమే ఆధారం తప్ప మరొకటి లేదు

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డబ్బులు పంచుతున్నాయి

కాంగ్రెస్ రూ.7 వేలు ఇస్తే, బీఆర్ఎస్ రూ.5 వేలు పంచుతోంది

డబ్బులు తీసుకోండి... పువ్వు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి

బీఆర్ఎస్ పాలనలో బిల్డర్ల వద్దనుండి ఫ్లోర్ లకు ఫ్లోర్ లే తీసుకున్నరు






కాంగ్రెస్ పాలనలో అపార్ట్ మెంట్ కు ఫ్లోర్ కడితే ఎంత ఖర్చయితే అంత బిల్డర్ల నుండి వసూలు చేసి ఆ భారాన్ని కొనుగోలు దారులపై మోపుతున్నారు

ముస్లింలకు కాంగ్రెస్, బీఆర్ ఎస్ వెంట పడి మరీ కుట్టు మిషన్లు, మిక్సర్, గ్రైండర్లు ఇస్తున్నారు

ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని చెబుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోండి

జూబ్లిహిల్స్ ప్రజలారా....మీరిచ్చే తీర్పు మీకోసం పోరాడే బీజేపీ కార్యకర్తలకు బలం కావాలి

రాష్ట్రంలో ఆర్కే బ్రదర్స్ (రేవంత్, కేటీఆర్) పాలన కొనసాగుతోంది

అభివృద్ధి కావాలో, అరాచకం కావాలో తేల్చుకోండి

విర్రవీగిన కేసీఆర్ మెడలు వంచింది బీజేపీయే

కాంగ్రెస్ మెడలు వంచి అధికారంలో నుండి దింపేది కూడా బీజేపీయే

లాఠీలు, కేసులకు భయపడకుండా ప్రజల కోసం

ముస్లిం అంటేనే కాంగ్రెస్సేనని అన్నదే సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ గెలిస్తే సొంత పైసలతో ఖబరస్తాన్ కట్టిస్తానని చెప్పింది కేటీఆరే

మళ్లీ చెబుతున్నా... బీజేపీ అంటేనే హిందువు... హిందువు అంటేనే బీజేపీ

20 శాతం ముస్లింల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్

హిందువుల ఓట్లు అవసరం లేదన్నట్లుగా ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారంటే ఏమనాలి

80 శాతం మంది హిందువుల పక్షాన పోరాడుతోంది బీజేపీయే

హిందూ ఓటు బ్యాంకు దమ్మేందో జూబ్లిహిల్స్ ప్రజలు చూపబోతున్నారు

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 09: